### వేములపూడి యువనేస్తం
# రిజిస్ట్రేషన్ స్టాల్ ప్రారంభం



నర్సీపట్నం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన యువనేస్తం పథకానికి సంబంధించిన ఉచిత రిజిస్ట్రేషన్ స్టాల్‌ను బుధవారం వేములపూడిలో ఎంపిపి సుకల రమణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ ఉచిత రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసిన మంత్రి అయ్యన్నపాత్రుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్‌బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బివి.సుబ్రహ్మణ్యం, వేములపూడి గ్రామకమిటీ అధ్యక్షులు పోలుపర్తి వెంకునాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లబెల్లి తాతాజీ, పల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు అందని భోజనం

యలమంచిలి రూరల్ : యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు రోజులుగా రోగులకు భోజనం సరఫరా నిలిచిపోయింది. ఈ పథకాన్ని పొందిన గుత్తేదారు పట్టించుకోకపోవడం, వంటవారు రాకపోవడంతో భోజన సరఫరా ఆగిపోయింది. ఈ ఆసుపత్రిలో రోగులతో పాటు వారితో వచ్చే ఒక సహాయకునికి భోజనం పెడుతున్నారు. ఆదివారం నుంచి సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని వైద్యాధికారి శ్రీహరి ధృవీకరించారు.

## ముఖ్యమంత్రి యువనేస్తం సెంటర్ ప్రారంభం

గొలుగొండ : ముఖ్యమంత్రి యువనేస్తం ఉచిత రిజిస్ట్రేషన్ సెంటర్‌ను గొలుగొండ సాయిబాబా గుడి వద్ద నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత రిజిస్ట్రేషన్ సెంటర్‌ను డిగ్రీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### జనసేన ఆధ్వర్యంలో
# దోమలపై దండయాత్ర



భీమునిపట్నం : ఇటీవల పెరుగుతున్న డెంగ్యూ, విషజ్వరాల నేపద్యంలో దోమలపై దండయాత్ర కార్యక్రమం జనేసేన పార్టీ కార్యకర్తలు భీమిలీ తగరపువలస డివిజన్ లో ఉన్న అన్ని వార్డులలో బ్లీచింగ్ జల్లడమే కాకుండా కాలువలు మరియు నిలవ నీటిపై కిరోసిన్ వేసి దోమల లార్వా ని అరికట్టేందుకు అ పార్టీ కార్యకర్తలు పూనుకొన్నారు బుధవారం ఉదయం చిట్టివలస, కొత్తపేట జూట్ మిల్ క్వార్టర్స్, కొండ పేట, విల్సన్ పేట, మరియు పెట్రోల్ బంకు, పరిసర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టింది. ఆటో మైక్ పబ్లిసిటీ ద్వారా దోమల నివారణ అంశాలు పై ప్రజలకు తెలియచేశారు. జనసేన పార్టీ ప్రతి రోజూ ఈ కార్యక్రమం చేపట్టనున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ కార్యకర్తలు హరికృష్ణ, శివశంకర్, లవ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు పింఛన్ దారుల
# సమస్యలపై ధర్నా

భీమునిపట్నం : తగరపువలసలో ఈ పీ ఎఫ్ పింఛన్ దారుల సమస్యలపై ఈరోజు (గురువారం) విశాఖ పి.ఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు అధ్యక్షులు అల్లు బాబూరావు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వెయ్యి రూపాయిలు మాత్రం ఫించన్ ఇస్తున్నారని ఈరోజుల్లో అన్ని ధరలు పెరగడంతో ఇచ్చిన పింఛన్ ఏమాత్రం చాలడం లేదని, కనీస పింఛన్ మూడువేలు ఇస్తే బాగుంటుందని అన్నారు.

ఈ ధర్నా లో పాల్గొవలసిన పింఛన్ దారులు ఉదయం 8 గంటలకు స్థానిక పుట్ బాల్ గ్రౌండ్ నకు చేరుకోవాలని ఆయన తెలిపారు.

# జివిఎంసి కమిషనర్ హరినారాయణ ఆకస్మిక తనిఖీ

భీమునిపట్నం భీమిలి డివిజన్ 26 మరియు 27వ వార్డులో జి.వి.ఎం.సి. కమీషనర్ హరినారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సంగివలస కాలని లో మురుగు కాలువలను సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు అలాగే శానిటేషన్ ఎలా చేస్తున్నారు, ప్రతీరోజు చెత్త తీసేటపుడు మీదగ్గరకు వచ్చి తీసుకొని వెళ్తున్నారా అని అడుగారు, జోనల్ కమీషనర్ పి. దుర్గాప్రసాద్ శానిటేషన్ సిబ్బంది తక్కువగా ఉండటం వలన సమస్య వస్తుంది అనగానే త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. స్కూల్ స్థలంలో కొంతమంది వ్యక్తులు కబ్జాచేయుటకు ప్రయత్నిస్తు న్నారని, దీనికి సంబంధించి పునాదులు కూడా వేసారని. స్థానికులు చెప్పగా, అక్కడే ఉన్న జోనల్ కమీషనర్ ని .ఎ.ఇ లను పిలిచి స్కూల్ స్థలం కు ప్రహరీ నిర్మించాలని చెప్పారు .నాలుగు లక్షలు రూపాయలతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ నిరుపయోగముగా ఉన్నాయని చెప్పగా, అర్జెంటుగా వాటిని కేర్ టేకర్ ని పెట్టి వినియోగములోకి తేవాలని అన్నారు. గ్రామస్తులతో కమీషనర్ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం అనేది మురుకు కాలువలు వలన రావని పరిశుభ్రంగా ఉన్న నీటిలో డెంగ్యూ దోమ పుడుతుందని, అందుకే నీరు వాడే పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎల్లవేళలా మూతలు పెట్టాలని , జ్వరం వస్తే ఆలశ్యం చేయకుండా వెంటనే ఆస్పత్రికి వెళ్లి రక్తపరిక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో భీమిలి డివిజన్ టి.డి.పి అద్యక్షులు గంటా నూకరాజు, జోనల్ కమీషనర్ పి. దుర్గాప్రసాద్, ఎ.సి.పి హరిబాబు, టి.పి.ఓ మెహబూబా జాన్, .ఎ.ఇ.లు ఈశ్వరరావు, ఇమ్మానుయాల్ టి.డి.పి నాయకులు చోడిపిల్లి సాయి, కాస రపు నాగరాజు, ఊళ్ళ దుర్గారావు, కృష్ణారావు మాస్టర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

గాజువాక: బి.సి.రోడ్డు సమీపంలోని టి.యన్.ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన. వైకాపా విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త యం.వి.వి సత్యన్నారాయణ సహాకారంతో శంకర్ ఫౌండేషన్ వారి పర్యవేక్షణలో బుధవారం నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్యశిభిరాన్ని గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వైద్యులు రోగులకు కంటి పరీక్షలను చేసి ఉచితంగా మందులతోపాటు, అవసరమైనవారికి కళ్ళఅద్దాలను కూడా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తిప్పలనాగిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పేదరోగులకు ఏంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటిరోగులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్యసేవలను పొందారు. పేదరోగుల పట్ల వైకాపా నేత యం.వి.వి సత్యన్నారాయణ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మార్డుపూడి పరదేశి, మొల్లిచిన్న, యువశ్రీ, ధర్మాలశ్రీను, పిట్టరెడ్డి, శాంతికుమారి, సంపంగి ఈశ్వరరావు, గోవిందు, రామ్‌కుమార్, జగదీష్, తదితరలు పాల్గొన్నారు.



# అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది

### రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



విశాఖపట్నం : 37వవార్డు పరిధిలో గల ఇందిరానగర్-3 గ్రామంలో బుధవారం శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవ రాత్రి మహోత్సవము సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్య క్రమంనకు 37వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ముందుగా ఇందిరానగర్-3 గ్రామా కమిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయకుని విగ్రహానికి పూజలు నిర్వ హించారు.



అనంతరం పెద్దలు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్న యూత్ వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. దేవులందిరిలో మొదటి పూజ అందు కుంటున్న విగ్నేశ్వరుని సాక్షి గా అందరు కలసికట్టుగా ఐకమత్యంతో మెలగాలని కన్నా వారికీ ఉన్న ఊరుకి మంచి పేరు తేవాలని మనస్ఫూర్తిగా ఆదేవుణ్ణి ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### పంచగ్రామాల భూసమస్య పరిష్కారంకై అసెంబ్లీ హాల్లో ఉన్నతస్థాయి సమావేశం

ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్ ,72 వ వార్డ్ అధ్యక్షుడు పి వీ నరసింహం టీడీపీ నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు కర్రి స్వామి ,టీడీపీ నాయకుడు గుసిడి శంకరరావు పంచగ్రామాల రైతులు పాల్గొన్నారు.

### నా వల్ల రాధను తప్పించారన్నది అవాస్తవం

తెలియజేశారు. గడపగడపకు వైసీపీలో భాగంగా నవరత్నాలు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. సెంట్రల్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి అందరిని కలుపుకొని పనిచేస్తానని చెప్పారు. తనకు ఎవరితోనూ విభేదాలు లేవన్న మల్లాది విష్ణు తన వల్ల రాధాను తప్పించారన్నది అవాస్తవమని స్పష్టం చేశారు.

### అభ్యర్థులను ముందుగానే ప్రకటిస్తాం : ప్రత్తిపాటి

అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు భూమి పూజ నిర్వహించారు. ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్న సీపీఎస్ రద్దు విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని జీవీ ఆంజనేయులు చెప్పారు. శాసనసభలో ప్రతిపక్ష పాత్రనూ తామే పోషించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్లు పేర్కొన్నారు.

### అన్యాయంపై బొబ్బిలి పులిలా తిరగబడాలి

11 రాష్ట్రాలకు ఆ ప్రయోజనాలను కొనసాగిస్తున్నప్పుడు ఏపీకి ఇచ్చిన ఆ హామీని ఎందుకు నెరవేర్చరని అసెంబ్లీ ద్వారా కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నాం. మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల అవలంబిస్తున్న వివక్షపూరిత ధోరణి భారత ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని సభ అభిప్రాయపడుతోంది. ఏపీకి తప్పనిసరిగా పన్ను రాయితీలతో కూడిన ప్రత్యేక హోదాను ఇవ్వాలని, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చిన హామీలతో పాటు చట్టంలో పేర్కొన్న అన్ని హామీలను సంపూర్ణంగా అమలుచేయాలని సభ డిమాండ్ చేస్తోంది. ఈ హామీలు నెరవేర్చడం ద్వారా పార్లమెంట్ వ్యవస్థ గొప్పతనాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కేంద్రం గౌరవించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నాం అని చంద్రబాబు తీర్మానం చదివి విన్పించారు. సీఎం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు సమర్థించారు.

### ఆ అన్యాయాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం..

ఏపీ విభజన హామీల సాధన కోసం తాను చేస్తున్న పోరాటం కేంద్రంపైనేనన్నారు చంద్రబాబు. ఏపీ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నానని, అంతేతప్ప తన స్వార్థం కోసం కాదన్నారు. తన పోరాటం భావితరాల భవిష్యత్తు కోసమని, ఈ గడ్డపై పుట్టిన ప్రతిఒక్కరూ ఈ పోరాటాన్ని స్వాగతించాలలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని, నరనరాన ఆ బాధ ఉందని, ఈ తరుణంలో ఏపీలోని భాజపా నేతలు కేంద్రం వైఖరిని నిరసించాలని కోరారు. ఆంధ్రుడనుకొనే ప్రతి వ్యక్తీ కేంద్రం వైఖరిపై బొబ్బిలి పులిలా తిరగబడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### విష్ణుకుమార్ రాజు, సీఎం మధ్య సంవాదం

దారుణమన్నారు. ఇలాంటి సున్నితమైన అంశాలపై అడ్డంగా మాట్లాడితే మాత్రం ప్రజలు ఊరుకోరు. చాలా కోపంగా ఉన్నారు. కేంద్రం ఏపీ పట్ల చూపుతున్న వివక్ష వైఖరిని నేటి తరాలే కాకుండా భావితరాలు కూడా క్షమించవన్నారు. కేంద్రం వైఖరితో పుట్టబోయే వాళ్లకు కూడా నష్టం జరుగుతుందని సీఎం ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రం వైఖరిని నిరసిస్తూ అసెంబ్లీలో తాము ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరచాలని భాజపా ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి కోరారు. ఈ గడ్డపై పుట్టి ఉంటే కేంద్రం వైఖరిని నిరసిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరచాలని కోరారు.

### తీవ్ర వాయుగుండం.. తెలుగు రాష్ట్రాలకు పిడుగుల వాన!

ఏపీలోని శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు మెటిరాలలాజికల్ డిపార్ట్‌మెంట్ బుధవారం హెచ్చరించింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లోనూ వర్షపాతం కురుస్తుందని తెలిపింది. ఇటు తెలంగాణలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాల్‌పల్లి, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

### పెట్టుబడులకు గేట్ వే ఆఫ్ ఇండియా ఏపీ

అభివృద్ధి వివరించారు. ఈ సందర్భంగా కొరియాకి చెందిన జిఎస్ గ్లోబల్ ప్రెసిడెంట్ సీయాహాంగ్ తో మంత్రి భేటీ అయ్యారు. స్టీల్,పెట్రోలియం, కెమికల్స్, కోల్, ఇండస్ట్రియల్ ప్రాడక్ట్స్,లాజిస్టిక్స్,రిటైల్ రంగాల్లో వివిధ దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న జిఎస్ గ్లోబల్ ఏపీకి రావాలని మంత్రి ఆహ్వానించారు. త్వరలోనే ఏపీకి వస్తామని, తక్షణమే కంపెనీ తరపున ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉన్న రంగాలను గుర్తిస్తామని జిఎస్ గ్లోబల్ ప్రెసిడెంట్ సీయాహాంగ్ మంత్రికి హామీ ఇచ్చారు. అనంతరం హెచ్ పి కంపెనీ చీఫ్ ఆర్కిటెక్ట్ క్రిక్ తో సమావేశమైన మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న రియల్ టైం గవర్నెన్స్ గురించి వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ అంశాలలో హెచ్ పి కంపెనీ సహకారం కావాలని మంత్రి కోరారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ కి వచ్చి రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ ని సందర్శిస్తామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కావాల్సిన పూర్తి సహకారం అందిస్తామని హెచ్ పి కంపెనీ చీఫ్ ఆర్కిటెక్ట్ క్రిక్ తెలిపారు.

**పారిశ్రామిక విప్లవానికి సహకారం కావాలి-లోకేష్**

నాలుగవ పారిశ్రామిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ వేదిక కానున్నదని, దీనికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సహకారం కావాలని మంత్రి లోకేష్ కోరారు. సెంటర్ ఫర్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ మూరత్, మెంబర్ ఆఫ్ మేనేజింగ్ బోర్డ్ సరిత, బోర్డ్ సభ్యుడు హ్యారిసన్ లతో మంత్రి చర్చించారు. కనపడే పాలన...కనిపించని ప్రభుత్వం అనే లక్ష్యంతో పేపర్ లెస్ గవర్నెన్స్, ఈ క్యాబినెట్, రియల్ టైం గవర్నెన్స్‌లను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామన్నారు. 10 లక్షల ఐఓటి పరికరాలు వినియోగిస్తూ రియల్ టైం లో సమాచారం తెలుసుకుంటున్నామని వివరించారు. కొరియాకి చెందిన అతి పెద్ద కార్ల కంపెనీ కియా అనంతపురంలో ఏర్పాటైంది. ఇసుజు,హీరో మోటార్స్,అపోలో టైర్స్,అశోక్ లైల్యాండ్ లాంటి కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో నెంబర్ ఒన్ గా ఉన్నాం.

పరిశ్రమల నుండి వచ్చిన అభిప్రాయాల ద్వారా దేశంలో నెంబర్ ఒన్ గా నిలిచాం రాష్ట్రంలో 100 ఎకనామిక్ సిటీలు అభివ ృద్ధి చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నాం మెగా ఫ్యాక్టరీలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నాం.

డ్రోన్లు, లైడార్ టెక్నాలజీ అనుసంధానంతో రోడ్ల నాణ్యత తెలుసుకుంటున్నాం డ్యాష్ బోర్డు ఏర్పాటు ద్వారా శాఖల మధ్య పోటీ పెరిగి...మంచి ఫలితాలు వస్తున్నాయి ఒకే సమాచారం... సర్టిఫికెట్లు లేని పాలన కోసం ఈ ప్రగతి కార్యక్రమం ప్రారంభించాం. ల్యాండ్ రికార్డులను డిజిటలైజ్ చెయ్యడం ,బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా వాటికి రక్షణ కల్పిస్తున్నాం డేటా అనలిటిక్స్,టెక్నాలజీ వినియోగం ద్వారా18 శాతం తక్కువ వర్ష పాతం ఉన్నా, వ్యవసాయంలో 24 శాతం వ ృద్ధి సాధించగలిగామని చెప్పారు. బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డ్రోన్ల వినియోగం ద్వారా భూ సార పరీక్షలు నిర్వహించబోతున్నామన్నారు.

# సినిమా దియేటర్లలో ప్రేక్షకులకు భద్రత ఏది

అనకాపల్లి: సీనిమా థియేటర్లలో భద్రతా ప్రమాణాలను పాటించాలని, ప్రజా రాజకీయ వేదిక వ్యవస్థాపకులు కనిశెట్టి సురేష్ బాబు డిమాండ్ చేసారు. పట్టణంలో నెహ్రూ చౌక్ జంక్షన్‌లో ఒక పైవేట్ కార్యాలయంలో సమా వేశం జరిగింది.

ఇటీవల గాజువాకలో కన్యా థియేటర్ అగ్నికి ఆహుతి అయిన నేపథ్యంలో మన అనకాపల్లి సినిమా థియేటర్ లలో భద్రతా ఎలా ఉంది అనే అంశం పై చర్చ జరిగింది. ఈ చర్చలో మన ప్రాంతంలో కొన్ని సినిమా దియే టర్లలో భద్రతా ప్రమాణాలు పాటించటంలో అలసత్వం వహిస్తున్నారన్న విషయం సమావేశం ద ృష్టికి కొంత మంది తీసుకువచ్చారు. అందు ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ మెజర్ మెంట్లలో ప్రమాదాలు జరిగినప్పుడు ఒక ఫైర్ ఇంజన్ సినిమా థియేటర్ చుట్టూ తిరుగుటకు వీలుగా స్థలం ఉండాలి. కొన్ని థియేటర్లలో ఈ స్థలంలో కూడా టూవీలర్స్ ను పార్కింగ్ స్థలంగా మార్చేసి అక్రమంగా డబ్బులు వసూల్ చేస్తున్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఫైర్ వెహికిల్ కాదు కదా లోపల ఉన్న ప్రేక్షకులు ఒక్కసారిగా బయటకు వచ్చేందుకు వీలుండదు. ఇది అందరి ద ృష్టికి కనిపించే భద్రతా పరమైన అంశంలో డొల్ల తనం దీనిమీద అధికారులు ద ృష్టి సారించుటలో పూర్తిగా వైఫల్యం పొందారని సమావేశం అభిప్రాయ పడింది మరి కనిపించని భద్రతాప్రమాణాలు ఎమౌతుందోనని సమావేశం ప్రశ్నించింది. సినిమా థియేటర్ లలో భద్రతను పర్యవేక్షించ వలసిన బాధ్యత స్థానిక తహసీల్దా రు, స్థానిక ఫైర్ & సేఫ్టీ అధికారులదే. వారు సరిగా స్పందించుట లేదు కనీసం ప్రత్యక్షంగా కనిపించే ఫైర్ ఇంజన్ తిరుగటకు వీలుగా థియేటర్ నాలుగు వైపులా ఎటువంటి పార్కింగ్ లకు అనుమతించ వద్దు, ఎవ్వరైనా అతిక్రమించి పార్కింగ్ ఏర్పాట్లు చేస్తే అట్టి వారిపై కటినంగా ఉండి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అదే విధముగా కనిపించని సినిమా థియేటర్ భద్రత పై కూడా భద్రతగా ఉండాలని కోరుతున్నాము.

# జ్వరం సోకిన వెంటనే పరీక్ష, చికిత్స చేయించండి

**- ప్రజలు ఇంటిలోని నీటిని పారబోసి తాజాగా నింపుకోవాలి - ఇంటిలో, వాటర్ ట్యాంకులు, నీటి నిల్వలపై మూతలు ఉంచండి**
**- ఇంటి ఆవరణలో, ఖాళీ కొబ్బరి బొండాలు, వాడిపడేసిన టైర్లు - మనీప్లాంట్ బాటిల్స్, ఖాళీ బాటిల్స్ లో నీరు లేకుండా చూడండి**
**- జ్వరం సోకిన వెంటనే రక్తపరీక్ష, చికిత్స చేయించండి - దోమల ఉత్పత్తికి అనుకూల వాతావరణం లేకుండా చేయండి**
**- లార్వా గుర్తిస్తే చుట్టు ప్రక్కల 200 గృహాలకు ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయండి. - ప్రజలు పనికిరాని వస్తువులు, చెక్కలు, చెత్త బయటపడవేయండి - ప్రజారోగ్యానికి భంగం కలిగించే వ్యక్తికి రూ.10,000 జరిమాన**



## - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం, సెప్టెంబరు 19 :- ప్రజారోగ్యానికి భంగం కలిగించేలా, పరిశుభ్రత పాటించని నాలుగవజోన్ 46వ వార్డు కు చెందిన పిలకవానిపాలెం ఇంటి యజమానికి పదివేల రూపాయలు జరిమానాను జివియంసి కమిషనర్ హరినారాయణన్ విధించారు. పిలకవానిపాలెంకు చెందిన అమ్మాయికి డెమగ్యూ సోకి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదని, ఆమె తల్లిని బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జ్వర కారణాలను కనుగోన్నారు. మలేరియా సిబ్బంది వచ్చి జాగ్రత్తలు చెబుతున్నది లేనిది అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా చుట్టు ప్రక్కల 200 గృహాలకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించాలని ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్‌ను ఆదేశించారు. డ్రెయిన్స్ క్లీనింగ్, రహదారి పరిశుభ్రత సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరికైనా జ్వరం సోకిన వెంటనే రక్త పరీక్ష చేయించి మందులు వాడేలా చూడాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రక్కనున్న చెత్తను తక్షణం తోలగించాలని పేర్కోన్నారు. జివియంసి పాఠశాల ఆవరణలో పాడుపడిన రెండు భవనాలను కూలద్రోయాలని ఆదేశించారు.

తోలుత మూడవజోన్ 29వ వార్డు భూపేష్‌నగర్, బౌదారరోడ్ లో మలేరియా సోకిన కుటుంబాన్ని పరామర్శించారు 14 రోజుల పాటు మందులను వాడడం ద్వారా మలేరియా పూర్తి నివారణ జరుగుతుందని తెలిపారు. పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. కాలువలను పరిశుభ్రపరచాలని, ప్రజామరుగుదొడ్లు వినియోగించుకోనేలా చూడాలని ఆదేశించారు. రైల్వేట్రాక్‌పై బహిరంగ మలవిసర్జన చేస్తున్న వారిని పిలిపించి టాయిలెట్లు వాడాలని, బహిరంగ మలవిసర్జన అనారోగ్య హేతువని తెలిపారు. భూపేష్‌నగర్‌లో యుజిడి పైపులైన్లు వేయాలని ఇ.ఇ గనేష్‌కుమార్‌ను ఆదేశించారు.అక్కడ నెల్లూరు మెస్ కేటరింగ్ పాయింట్‌కు తాళం వేశారు. పుట్‌పాత్‌పై నిర్వహిస్తున్న సాయిక్రిష్ణ టీ సెంటర్‌ను తొలగించారు. చావుల మదుం కూడలి వద్ద రహదారి శుభ్రం చేయడాన్ని చీపురుపట్టి ఎలా పరిశుభ్రం చేయాలో కమిషనర్ ప్రదర్శించి చూపారు. తదుపరి భీమిలి జోన్ సంగివలస కాలనీ లో డెంగీ సోకి రకవరీ అయి డిశ్చార్జి అయిన వ్యక్తిని పరామర్శించారు. అదేవీధిలో డెంగీ సోకిన బాలుడు రికవరీ అయినా పట్టించుకోవడం లేదని తెలుపగా 76 వేల ప్లేట్‌లెట్స్ ఉంటే ప్రమాదం లేదని, మందులు వాడుతున్నందున భయమేమిలేదని కమిషనర్ ధైర్యం చెప్పారు. అనంతరం ఒకటవ జోన్ 2వ వార్డు దోభిఘాట్‌లో నివాసముంటున్న బాలునికి డెంగీ సోకి కె.జి.హెచ్‌లో చికిత్స పొందుతున్నాడని, ప్రమాదమేమి లేదని అతని తాత తెలిపారు. అప్రమత్తంగా ఉండాలని, జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష, చికిత్స తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దోమలు పెరగగకుండా అన్ని బ్రీడింగ్ పాయింట్లను జీరో స్ధాయికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పర్యటనలో ప్రత్యేక అధికారులు విజయమనోహర్, రమణమూర్తి, నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఒకటవ జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, మూడవ జోనల్ కమిషనర్ బి.చిట్టిబాబు, భీమిలి జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఏ.యం.ఓ.హెచ్‌లు డా.మురళీమోహన్, డా.సుధాకర్, డా.యస్.జయరాం, ఇ.ఇ లు గణేష్‌కుమార్, ఉదయ్‌కుమార్, జోనల్ సిబ్బంది, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



*క్రియేటివ్ యూత్ అసోసియేషన్ మురళి నగర్ సెక్టార్-8 వర్మ కాంప్లెక్స్, ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సావల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా ప్రముఖ వైద్యులు కళా హాస్పిటల్ అధినేత , విశాఖ దక్షిణ నియోజకవర్గ వై ఎస్ ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ విరాలదాత సనపల నవీన్ కుమార్ యూత్ సభ్యులు పూజారి రాము, కొల్లి సంతోష్, గొంప సతీష్, వావిలపల్లి రవి కుమార్, య0డ మహేష్ కుమార్, అన్నెపు ఉమామహేష్ , తదితరులు పాల్గొన్నారు*

## గీతం ఫిన్‌టెక్ విద్యార్ధులకు న్యూయార్క్ కంపెనీ ఆహ్వానం




సాగర్‌నగర్ : దేశంలో తొలిసారిగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన ఫిన్‌టెక్ అకాడమిలో రెండేళ్ళ ఎంబిఎ ఫిన్‌టెక్ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్ధులకు న్యూయార్క్ కు చెందిన క్యుములస్ నెక్సస్ సంస్థ నుంచి ఆహ్వానం అందింది. న్యూయార్క్ కేంద్ర కార్యాలయంలోని కంపెనీ ప్రతినిధి సిఐఓ కెల్లీ ఫ్లెమింగ్ తో పాటు, సిఇఓ క్రిస్ నోబుల్, లండన్‌లోని సిటిఓ రోణంకి నందకిషోర్‌లు స్కైప్ ద్వారా గీతం ఫిన్‌టెక్ విద్యార్ధులను ఇంటర్వ్యూ చేశారు. విద్యార్ధులలో ఫిన్‌టెక్ విషయ పరిజ్ఞానం మెండుగా ఉందని అవసరం అయితే కోర్సును అభ్యసిస్తునే తమ ప్రాజెక్టులకు పార్ట్ టైమ్‌గా పనిచెయవచ్చునని ఆహ్వానం పలికారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీలో పేరొందిన న్యూయార్క్ కంపెనీలో ఈ విధంగా విద్యార్ధులకు అవకాశం లభించడం అభినందనీయమని ఫిన్‌టెక్ అకాడమి కో-అర్డినేటర్ లెబెన్ జాన్సన్ పేర్కొన్నారు.

త్వరలో విశాఖలో జరిగే ఫిన్‌టెక్ ఫెస్టివల్‌కు హజరవుతున్న న్యూయార్క్ కంపెనీ ప్రతినిధులు గీతంను సందర్శించనున్నారని ఆయన తెలిపారు.ఫిన్‌టెక్‌కు రానున్న రోజులలో విశాఖ కేంద్రం కానున్నదని ఈ దృష్ట్యా విద్యార్ధులకు పెద్ద అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.

# ఆటో డెస్క్ రివిట్‌పై గీతం లో వర్క్‌షాప్

సాగర్‌నగర్ : సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆటోడెస్క్ రివిట్ సాంకేతిక పరిజ్ఞానంపై బుధవారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ముఖ్యఅతిధిగా హజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సివిల్ ఇంజనీరింగ్ రంగంలో నిర్మాణాల నాణ్యతకు, భవన ప్రణాళికలను సమర్ధంగా రూపొందించడానికి ఆటోడెస్క్ రివిట్ వంటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించిన డేటాప్రో సంస్థ ప్రాజెక్ట్ నిపుణుడు ఐ.శ్రీప్రకాష్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి ముందే సాఫ్ట్‌వేర్ సహయంతో భవనాల రూపురేఖలను త్రిడి పరిజ్ఞానంతో సరిచూసుకోవడానికి ఆటోడెస్క్ రివిట్ ఉపయోగపడుతుందన్నారు.

కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.వి.రమేష్, కో-ఆర్డినేటర్‌లు కె.చిట్టిబాబు, డాక్టర్ వి.సౌజన్యవాణి, ఎన్. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వృధ దంపతులకు సన్మానం



కంచరపాలెం : వినాయక చవితి ఉత్సవాల్లో బాగంగా జీవీఎంసీ 40 వ వార్డు పరిది లక్ష్మీ నగర్ యూత్ అశోశియేషన్ సహకారంతో శ్రీ వెంకటేశ్వర ప్రచార సమితి మునగాడా వారి ఆధ్వర్యంలో 15 మంది వృధ దంపతులకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గున్న వెంకటేశ్వర ప్రచార సమితి కన్వీనర్ శరగడం పరదేశి నాయుడు మాట్లాడుతూ సృష్టి లో 84 లక్షల జీవరాసుల్లో మానవ జాతి గొప్పదన్నారు.

మనకు జన్మనిచ్చిన తల్లి దండ్రులు దైవ స్వరూపాలని వృధాప్యంలో వారికి పోషించడం మనకర్తవ్యమన్నారు.

కార్యక్రమంలో లక్ష్మీ నగర్ వెల్ఫేర్ సభ్యులు వేంకటగిరి, పి.జ్యోతిష్, పి.శంకర్ , ఎన్. గురునాధ్ , వెంకటేశ్వర ప్రచార సమితి సభ్యులు శరగడం జగదీష్ , నాగేందర్ పెద్ద సంఖ్యలో స్ధానికులు పాల్గున్నారు .

## చంద్రన్న బీమా పత్రం అందజేత



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిది అశివానిపాలెం వద్ద నివాసముంటున్న శ్యామల ( 53 ) ఇటివలే ఆనారోగ్యంతో మృతి చెందడంతో 25 వేల చంద్రన్న బీమా పత్రాన్ని టీడీపి 41 వ వార్డు అద్యక్షుడు పెంట కోట త్రినాధరావు బుదవారం ఉదయం అతడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపి వార్డు నాయకులు పెంటకోట అజయ్ బాబు, బీమా మిత్రా సభ్యురాలు భవానీ, సాధికారిక మిత్ర సభ్యులు పాల్గున్నారు .

## దోమల నివారణకు స్ప్రేయింగ్ మిషన్లు

రావికమతం : దోమల నివారణకు ఏడు బ్లోయర్ స్ప్రేయింగ్ యంత్రాలను పంచాయతీలకు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ విస్తరణాధికారి మహేష్ మాట్లాడుతూ డ్రైనేజీల్లో దోమ లార్వాలు తయారు కాకుండా నిలువరించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడతాయన్నారు. మండలంలో అన్ని పంచాయతీలకు వీటిని అందజేస్తామన్నారు.

## యువనేస్తం రిజిస్ట్రేషన్ స్టాల్‌ను వినియోగించాలి



నాతవరం : ముఖ్యమంత్రి యువనేస్తం రిజిస్ట్రేషన్ స్టాల్‌ను బుధవారం నాతవరంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఈ పథకం వర్తిస్తుందన్నారు. నిరుద్యోగులకు ఆసరా కల్పించేందుకు చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. మంత్రి అయ్యన్నపాత్రుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్‌బాబు ఉచిత రిజిస్ట్రేషన్ స్టాల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, ఎంపిటిసి అపిరెడ్డి మాణిక్యం, నాయకులు ఇటంశెట్టి దివాణం, బంగారు సూరిబాబు, చమ్మచింత విజయ్, నాతవరం మండల సోషల్ మీడియా టీం సభ్యులు గోపి శెట్టి, చీపురుపల్లి కల్యాణ్, లగుడు రమణ చింతకాయల శివ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో దోమల స్ప్రేయింగ్

రోలుగుంట : మండలంలోని పలు గ్రామాల్లో దోమలను స్ప్రేయింగ్ చేస్తున్నారు. కె.నాయుడుపాలెం, వడ్డిప, శరభవరం, కంచుగుమ్మల తదితర గ్రామాల్లో దోమల నివారణకు సంబంధించిన ఫాగింగ్ చేస్తున్నారు. ఇటీవల విష జ్వరాలు, డెంగ్యూ జ్వరాలు తీవ్రతరం కావడంతో గ్రామాల్లో విస్తృతంగా ఫాగింగ్ చేస్తున్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు పెంచిన వేతనం అమలు చేయాలి

యలమంచిలి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17న జిఒ నెంబరు 885 ద్వారా కాంట్రాక్టు కార్మికులకు రూ.1000 పెంచుతున్నట్లు జిఒ విడుదల చేసిందని, దాన్ని వెంటనే అమలు చేయాలని యలమంచిలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) ఆధ్వర్యంలో బుధవారం యలమంచిలి మున్సిపల్ కమిషనర్ బిజెఎస్‌పి.రాజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఏఐయుటిసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ మాట్లాడుతూ పెంచిన వేతనంతో పాటు గత 2016 ఆగస్టులో జిఒ నెంబరు 151 ప్రకారం రెండు సంవత్సరాల ఏరియర్స్ ఇవ్వాలని వినతిపత్రం అందజేశామన్నారు.

అదే విధంగా రాష్ట్ర యూనియన్ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలపై చర్చలు జరుపుతున్నాయని మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్.వెంకటరమణ, పి.పెంటయ్య, జి.రవికుమార్, భాస్కరరావు, ఎం.మల్లేశ్వరరావు, వి.కన్నాజి, రవిచంద్ర పాల్గొన్నారు.

## కొయ్యూరులో రెండో విడత స్ప్రేయింగ్ పూర్తి

కొయ్యూరు : మండలంలోని ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మలేరియా కారక దోమల నివారణ స్ప్రేయింగ్ పూర్తయినట్లు సహాయ మలేరియా నివారణ అధికారి కె.వరహాలదొర తెలిపారు. నెల రోజుల క్రితమే మొదటి దఫా స్ప్రేయింగ్ పూర్తవ్వగా రెండో దఫా ఈ నెలలో ప్రారంభించామన్నారు. మంప, కొయ్యూరు పంచాయతీల పరిధిలోని ఐదు గ్రామాలు మినహా మిగిలిన అన్ని పంచాయతీల్లో స్ప్రేయింగ్ పూర్తి అయిందన్నారు. ఏఎంఓ వెంట స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారిణి ప్రసన్న ఉన్నారు.



*ఈరోజు శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు సందర్భంగా పైనాపిల్ కాలనీలో విరాట్ భవనంలో జరిగిన జయంతి వేడుకలకు తూర్పు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త ఎమ్మెల్సీ శ్రీనివాస్ (వంశీకృష్ణ) ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు . అదేవిధంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో విశాఖ వుడ్ డెకార్స్ అసోసియేషన్ వారితో పాటు కార్పెంటరీ కుటుంబ సభ్యులు మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.*

# విజయభాను

## సంపాదకీయం

### మానవాభివృద్ధిలో ముందుడుగు పడాలి

ఐక్యరాజ్యసమితి తాజా అధ్యయనంలో మానవాభివృద్ధి సూచీలో భారత్ మెరుగైన స్థితిలో ఉన్నట్టు తేలటం ముదావహం. 1990లో ఉన్న స్థితిని నేటికి పోల్చి చూస్తే మానవాభివృద్ధిలో గణనీయమైన మార్పు ఉన్నట్లు మానవాభివృద్ధి సూచిక తెలిపింది. ఆయు ప్రమాణం కూడా పదకొండేండ్లు పెరుగటం ఆహ్వానించదగ్గ పరిణామం. కానీ స్త్రీ సమానత్వం, లింగ వివక్ష విషయంలో భారత్ ఇంకా చాలా వెనుకబడి ఉన్నదని,దీన్ని అధిగమించకుండా సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేయటం అసాధ్యమని తేల్చిచెప్పటం గమనార్హం. ఈ నేపథ్యంలోనే దేశం అన్నింటా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని చెప్పుకుంటున్న తరుణంలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించాల్సిన అవసరం ఉన్నది. ఉత్పత్తి రంగంలో పురోభివృద్ధి ఉండేట్లు చూసుకోవాల్సిన అవసరం ఉన్నది. అలాగే ఉద్యోగకల్పన పునాదిగా పారిశ్రామికీకరణను ప్రోత్సహించాలి. లేనట్లయితే సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధిలో భాగస్వామ్యం లేని ఓ అసంగతస్థితి ఏర్పడి సామాజిక అశాంతికి హేతువు అవుతుంది. ఈ విషయాలనే మానవాభివృద్ధి సూచీలో ఐక్యరాజ్యసమితి అధ్యయనం విశదపరిచింది. ఆక్స్‌ఫామ్ నివేదిక చెప్పినట్లుగా దేశంలో ఒక శాతం మంది చేతిలో 73 శాతం సంపద పోగైపోతే సమగ్రాభివృద్ధికి గొడ్డలిపెట్టుగానే భావించాలి. ఐక్యరాజ్యసమితి సూచనల వెలుగులో ఇప్పటికైనా చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఉన్నది. ఆరోగ్యం, విద్య, తలసరి ఆదాయం తూనికరాళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి నిర్వహించిన అధ్యయనంలో అనేక ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. ఎంతో వెనుకబడిన దేశమని చెప్పుకుంటున్న బంగ్లాదేశ్ చాలా విషయాల్లో భారత్‌కన్నా మెరుగైన స్థితిలో ఉండటం గమనించదగ్గది. ప్రకృతి సిద్ధమైన వనరులతో విస్తారమైన మానవ వనరులు కలిగి ఉండి కూడా భారత్ వెనుకబడిపోవటానికి సామాజిక వివక్ష, అణిచివేతలే ప్రధాన కారణమని మానవాభివృద్ధి సూచిక తెలిపింది. ముఖ్యంగా సమాజంలో సగభాగమైన మహిళల విషయంలో సర్వత్రా వివక్ష, అణిచివేతలున్న స్థితిలో వేగవంతమైన సమగ్రాభివృద్ధి అసాధ్యమన్నది గుర్తెరుగాలని ఐక్యరాజ్యసమితి చెప్పింది అక్షర సత్యం. దీనికి ప్రతీకగానే లింగసమానత సూచీలో 160 దేశాల్లో భారత్ 127వ స్థానంలో మగ్గిపోతున్నది. ఏడు దశాబ్దాల స్వేచ్ఛాభారతంలో నేటికీ మాధ్యమిక విద్య పూర్తిచేసిన వారిలో స్త్రీ, పురుషుల నిష్పత్తి మధ్య పూడ్చలేని అగాథం ఉన్నది. మాధ్యమిక విద్య పూర్తిచేసినవారిలో పురుషులు 64 శాతం ఉంటే, స్త్రీలు 39 శాతం మాత్రమే ఉన్నారు. ఆధునిక భారతంలో మహిళ ఆకాశమే హద్దుగా అభివృద్ధి చెందుతున్నదని, అన్నింటా సమానురాలిగా భాసిల్లుతున్నదని చెప్పుకుంటున్న తరుణంలో శ్రామికశక్తిలో మహిళల వాటా 27 శాతం మాత్రమే. అదే పురుషులు సుమారు 79 శాతం ఉన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థకు తలమానికమైన పార్లమెంట్‌లో కూడా మహిళలు 11.6 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుండటం మహిళ స్థితిని చెప్పకనే చెబుతున్నది. మిగతా వర్ధమాన దేశాలతో పోలిస్తే భారత్ పురోగమనం అన్నింటా నత్తనడకనే కనిపిస్తుండటం గమనార్హం.

దశాబ్దాలుగా ప్రణాళికాబద్ధంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నా మానవాభివృద్ధిలో చెప్పుకోదగ్గ మార్పు కనిపించని స్థితి నుంచి గత రెండు దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానాలతో పురోగమనం ఉన్నది. ఆరు దశాబ్దాలుగా దేశ స్థూల దేశీయోత్పత్తి లక్షకోట్ల డాలర్లకు చేరితే, గత రెండు దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానాల కారణంగా మరో లక్షకోట్ల డాలర్ల మార్కును దాటడం చెప్పుకోదగిందే. ఈ క్రమంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో ఫ్రాన్స్‌ను దాటేసి భారత్ ఆరవ స్థానానికి ఎగబాకడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. అయితే సంపద సృష్టి దానికదిగా సమస్త సామాజిక సమూహాల ఉద్ధరణకు మూలం కాకపోతే అది సామాజిక అసమానతలకు హేతువుగా మిగులుతుంది. ఈ నేపథ్యంలోంచే ఇప్పటికీ దేశం లో దాదాపు 15 కోట్ల మంది పౌష్టికాహార లేమితో సతమతమవుతున్న స్థితి ఉన్నది. ఐదేండ్లలోపు పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేనివారు 21 శాతం, వయస్సుకు తగ్గ ఎత్తు లేని వారు సుమా రు 39 శాతం ఉన్నారు. ఇక మహిళ స్థితి అయితే మరింత దారుణంగా ఉన్నది. దాదాపు 52 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్న స్థితి ఉన్నది. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అనుసరణీయమైనవి. పల్లెల్లోని సంప్రదాయ వృత్తుల్లోని నిపుణులను ప్రోత్సహించి సంపద సృష్టించేదిశగా తోడ్పాటునందించడం వినూత్న ప్రయోగం. దేశవ్యాప్తంగా కూడా ఇదే రీతిలో వ్యవసాయాన్నీ, పారిశ్రామీకరణను జోడుగుర్రాలుగా పురోగమనంలో పరుగులు పెట్టిస్తే, మానవాభివృద్ధిలో మరో ముందడుగు పడుతుంది.

# సమావేశాల్లో ఇక భోజనం కట్

## నిర్ణయించిన పాకిస్థాన్ ప్రభుత్వం



ఇస్లామాబాద్: లోటు బడ్జెట్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాకిస్థాన్ ప్రభుత్వం పొదుపు మంత్రం పఠిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రయాణ ఖర్చుల్లోనూ కోత విధించారు. అయితే,ఇందులో భాగంగా పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరో నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ అధికారులతో, మంత్రులతో, ప్రజా ప్రతినిధులతో నిర్వహించే సమావేశాల్లో ఇకపై భోజనాలను రద్దు చేసి దాని స్థానంలో బిస్కెట్లను మాత్రమే అందించనున్నారు. విదేశీయులతో జరిగే సమావేశాలకు ఇది వర్తించదు. అంతర్గతంగా జరిగే సమావేశాలకు మాత్రమే ఇది వర్తిస్తుంది. లోటు బడ్జెట్‌ను అధిగమించేందుకు పాక్ ప్రభుత్వం చిన్న చిన్న మార్గాల ద్వారా నిధులను సేకరిస్తోంది. అత్యంత విలాసవంతమైన కార్లను, వస్తువులను వేలానికి పెట్టింది.

ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఇమ్రాన్ ఖాన్ తొలి విదేశీ ప్రయాణం చేశారు. ప్రస్తుతం ఆయన దుబాయ్‌లో ఉన్నారు. ఈ పర్యటనకు గానూ ఆయన వీవీఐపీ ప్రత్యేక విమానంలో ప్రయాణమయ్యారు. పాక్ అధ్యక్షుడి నుంచి ఆర్మీ అధికార సిబ్బంది వరకు అందరి ప్రయాణ ఖర్చుల్లోనూ కోత విధించిన ఇమ్రాన్.. తన విదేశీ పర్యటనకు మాత్రం అత్యంత విలాసవంతమైన విమానాన్ని ఆశ్రయించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇమ్రాన్‌తో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి షా మహమ్మద్ ఖురేషి, ఆర్థిక శాఖ మంత్రి అసాద్ ఉమర్, సమాచార శాఖ మంత్రి చౌదరి, వాణిజ్య సలహాదారు అబ్దుల్ రజాక్ దావూద్ వెళ్లారు.


# శ్రీవారి ఆభరణాల్లో అవకతవకలు జరగలేదు

అమరావతి: తిరుమల శ్రీవారి ఆభరణాల విషయంలో ఎలాంటి అవకతవకలూ జరగలేదని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి స్పష్టం చేశారు. ఆభరణాలపై టీటీడీ క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహిస్తోందని చెప్పారు. శ్రీవారి ఆభరణాలకు సంబంధించి బ్రిటీష్ కాలంలో లెక్కలు అందుబాటులో లేవని.. మహంతుల నుంచి టీటీడీ బోర్డుకు పరిపాలన బదిలీ అయ్యే సమయానికి ఉన్న ఆభరణాలన్నీ ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ విషయాన్ని జస్టిస్ వాద్వా కమిటీ, జస్టిస్ జగన్నాథరావు కమిటీ నిర్ధారించాయని చెప్పారు. మండలి ప్రశ్నోత్తరాల సమయంలో భాజపా సభ్యుడు మాధవ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. శ్రీవారి ఆభరణాల భద్రతపై ఆరోపణలు వస్తున్నందున సిట్టింగ్ జడ్జితో కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి మంత్రి సమాధానమిస్తూ పాత కమిటీ రిపోర్టులను సభ్యులకు అందజేస్తామన్నారు.

# ముఖ్యమంత్రి యువనేస్తం నిరుద్యోగులకు వరం

మాకవరపాలెం ; ఎన్నికల్లో ఇచ్చిన హామీతో రాష్ట్రంలో నిరుద్యోగులందరికీ ముఖ్యమంత్రి యువనేస్తం పథకం కింద నిరుద్యోగ భృతి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మండల టిడిపి అధ్యక్షులు రుత్తల శేషుకుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వబ్బలరెడ్డి వెంకటరమణ(గోవింద) పేర్కొన్నారు. మాకవరపాలెం రెవెన్యూ కార్యాలయ ఆవరణలో బుధవారం ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ఉచిత నమోదు శిభిరం ఏర్పాటుచేశారు. దీనిని ప్రారంభించిన టిడిపి నాయకులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శేషుకుమార్ మాట్లాడుతూ మంత్రి అయ్యన్నపాత్రుడు చొరవతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమంపై అవగాహన పెంచుతున్నామన్నారు. ఈ పథకంలో చేరేందుకు అవసరమైన సాధికారసర్వేను తక్షణమే పూర్తిచేస్తున్నట్లు చెప్పారు. మాకవరపాలెం మండలంలోని 25 రెవెన్యూ గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా టిడిపి నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టిడిపి సోషల్‌మీడియా ఇన్‌ఛార్జి ఎం.వెంకటేశ్వర్లు, ఏటికొప్పాక చక్కెర కర్మాగార డైరెక్టర్ బోళెం సన్నిబాబు, టిడిపి సీనియర్ నాయకులు రుత్తల జోగిపాత్రుడు, పైల శ్రీనివాసరావు, రుత్తల నానాజీ, లగుడు శ్రీనివాసరావు, దుంగల అప్పలనాయుడు, దుంగల నారాయణరావు, రుత్తల నాని, కోసూరి నూకినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులంతా హిందువులే: మోహన్ భాగవత్



న్యూఢిల్లీ: భారతదేశంలో నివసిస్తూ భారతీయులుగా గుర్తింపు ఉన్న వారంతా హిందువులేనని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞాన్ భవన్‌లో మూడురోజులుగా జరుగుతున్న ఆర్‌ఎస్‌ఎస్ కాంక్లేవ్‌లో చివరిరోజైన బుధవారంనాడు ఆయన మాట్లాడుతూ, అంతా మనవాళ్లే, అంతా కలిసిమెలిసి ఉండాలన్నదే భారతీయ సిద్ధాంతమని అన్నారు. 'ఐక్యతను హిందువు నమ్ముతాడు. భారతీయులంతా హిందువులే. హిందువులందరినీ ఐక్యంగా ఉంచడానికే ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తోంది' అని పేర్కొన్నారు. హిందూ దేశం అంటే ముస్లింలకు స్థానం లేదని అర్థం చేసుకోరాదని అన్నారు.

కులమతాలకు అతీతంగా అందరూ ఎదగాల్సిన అవసరం ఉందని, కులతత్వంపై ఆర్‌ఎస్‌ఎస్‌కు నమ్మకం లేదని కూడా మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. అన్నిమతాలు సమానమేనని, మత మార్పిడులు అవసరం లేదని అన్నారు. మతమార్పిడుల కోసం మతాన్ని ఉపయోగించుకోరాదన్నారు. అసలు మతమార్పిడుల అవసరం ఏముందని ఆయన నిలదీశారు.

**రిజర్వేషన్లు అవసరమే...**

బలహీన వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు అవసరమేనని మోహన్ భాగవత్ చెప్పారు. రిజర్వేషన్ విధానానికి సంఘ్ మద్దతిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని అన్నారు.

**మైనారిటీల నిర్వచనంలో స్పష్టత లేదు**

మైనారిటీల నిర్వచనంలో స్పష్టత లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. అయితే మైనారిటీ పాపులేషన్‌తో మమేకం కావాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ్ కార్యక్రమాలకు అన్ని మతాల వారు రావచ్చని, అందరినీ తాము ఆహ్వానిస్తున్నామని అన్నారు.

## కవి సమయం

### 'నీ ప్రేమకై'

నీ ప్రేమకై, పరితపించి పోయానే
నీ అందాన్ని చూసి చూసి
పారిజాత పుష్పమును నేనెరుగలేదు
ఐనా కాని గాని
అలా, ... అలానే ఉంటావే
బాపు గీసిన బొమ్మను నేను చూడలేదు
ఐనా కాని గాని
అలా... అలానే ఉంటావే
రంభా, ఊర్వశీ, మేనక, త్రిలోత్తమ
గాంధర్వ కన్యలను నేను చూడలేదు
ఐనా కాని గాని కాని
అలా... అలానే ఉంటావే.. ॥నీ ప్రేమకై॥
జీవనదులు ఎలా... ఎలా ఉంటాయో!
నేనురుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
అడవిలోని అందాలు నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
హిమాలయ శ్రేణులు ఎలా... ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
ఎడారి అందాలు ఎలా... ఎలా ఉంటాయో!
నేనురుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే... ॥నీ ప్రేమకై॥
సంద్రపు అలలు ఎలా... ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
అమరావతి, ఎల్లోరా, అజంతా శిల్పాలు
ఎలా...ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
పాపి కొండలు అందాలు ఎలా.. ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
ఇన్నిన్ని అందాలు ఏం చేసుకుంటావ్
అన్నన్ని అందాలు చూసి ప్రేమించక ఎలా... ఎలా
ఉండగలనే... ॥నీ ప్రేమకై॥

... కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: ఏకాదశి రా.12.41; ఉత్తరాషాడ మ.2.36; రా.వ.7.02ల 8.48.

గురువారం 20-09-2018

**మేషం** : వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. స్నేహ పరిచయాలు విస్తరి స్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఖర్చు లకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయా ణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండు మిర్చి, స్టాకిస్టులు, వ్యాపా రస్తులు సంతృప్తి కానవస్తుంది. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కా రం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపార స్తులకు లాభ దాయకం. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరి చయం ఎంతో ఇబ్బంది కలిగి స్తుంది.ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బం దులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. ఖర్చులు అధిక మవు తాయి. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అంద జేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోస పోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికారులతో అవగాహన కుదరదు.కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

# సాయిబాబా చిన్న కథలు



### 'అమృతస్య పుత్రః'

అదే నిజమైన త్యాగము. త్యాగము వలన వైరాగ్యము, వైరాగ్యము వలన యోగము" అని బోధిస్తూ, అతనిని ఆలింగనం చేసుకున్నాడు." కానీ ఆ వ్యక్తి వణికి పోతూ వున్నాడు. భయం. ఆనందం అతనిలో కలుగుతున్నది. "స్వామీ! నా పాపములు మిమ్ములను అంటకుండుగాక" అని అన్నాడు అతడు.


చైతన్యుడు అతనిని అమాయకత్వమునకు నవ్వుతూ "అమాయకుడా? ఇక్కడ నీవు, నేను ఒకటే. ఇదిగో నామమును ఉపదేశిస్తున్నాను" అని చెవిలో ఏదో నామమును పలికాడు. చైతన్యుడు పలికిన నామము ఆ వ్యక్తి హృదయాల్ని సూటిగా తాకింది. ఆ క్షణములోనే అతనిలో పరివర్తన కలిగింది. ఆనందంతో "స్వామీ! నావంటి భాగ్యశాలి ఎవరూ ఉండరు. నేను పతితుడను కాను. పావనుడను. నన్ను ఇంత కాలము అంటుకుని వున్న దేహభ్రాంతి యీ క్షణము నుండి నన్ను వీడినది. "నేను నేనే" అని తెలుసు కున్నాను. నేను అమృత పుత్రుడను" అని చైతన్యునితో పలికాడు.

### పునరపి జననం

బలిచక్రవర్తి యొక్క కుమార్తె రత్నమాల బలిచక్రవర్తిని దానము అడిగే నిమిత్తము వచ్చిన వామనమూర్తిని చూచింది. దివ్యతేజస్సుతో, ముద్దులొలుకు మోముగల ఆ వటువును చూసి "ఆహా! ఎవరీ సుందరమూర్తి! మహా తేజోవంతుడుగా ఉంటున్నాడు. సమస్త కళలు ఇతని యందు మూర్తీభవించి యున్నవి. షోడశకళలతో వెలిగిపోతున్న ఈ బాలుడే నాకు పుత్రుడుగా జన్మించి వుంటే ఎంత బాగుండేది. అంతటి అదృష్టము కలుగుట సాధ్యమా! ఆ బాలునికి ప్రేమతో పాలిచ్చి లాలించి పాలించే భాగ్యము వుండేది కదా!" అని అనేక విధములుగా భావన చేసింది. అట్లు ఊహాలోకంలో పారవశ్యముతో మునిగి వున్నప్పుడు ఆమె వామనుడు తన తండ్రికి ఏమి అడిగినాడో, తన తండ్రి ఏమి యిస్తున్నాడో, అసలు అక్కడ ఏమి జరుగుతుందో గుర్తించలేదు. కొంత సేపటికి ఆమె కన్నులు తెరచి చూచేటప్పటికి తాను చూచిన దృశ్యము సహించలేకపోయింది. తన తండ్రి తలపై వామనుడు పాదము పెట్టి అణగద్రొక్కడం జరిగింది. రత్న మాలకు పట్టరానంత కోపము వచ్చింది. చిందులు త్రొక్కుతూ "నా తండ్రి శిరస్సుపై ఒక బీద బ్రాహ్మణుడు కాలు పెట్టి పాతాళమునకు అణగద్రొక్కుటయా!" అని ఆవేశముతో లేచింది. ఆమెలోని రాక్షసత్వం పైకి ఉబికింది. వామనుని చంపాలని ప్రయత్నించింది. బలిచక్రవర్తి సమయస్ఫూర్తితో ఆమెను సమాధానపరిచాడు. ఒక నిముషంలో ప్రేమ, మరొక నిముషంలో ద్వేషం ఈ రెండు పరస్పర వైరుధ్య ఉద్వేగాలకు గురి అయింది ఆమె. వామనునికి పాలివ్వాలని ఒక కోరిక.

...సశేషం

## సంకీర్తన



# ఓటర్ల నమోదు పక్కాగా నిర్వహించాలి

**పోలింగు బూతు స్థాయి అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించిన ఆర్.డి.వో ఎల్.రఘుబాబు**



కాకినాడ : భారతీయ ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు ప్రతి సంవత్సరము ప్రత్యేక ఓటర్లు నమోదు కార్యక్రమములో భాగంగా కాకినాడ సిటీ అసెంబ్లి నియోజక వర్గము ఓటర్ల నమోదు అధికారి అయిన ఆర్.డి.వో ఎల్.రఘు బాబు పోలింగు బూతు స్థాయి అధికారులతో ఓటర్ల నమోదు మరియు ఇంటింట ఓటర్ల సర్వే పై సమీక్ష చేసినారు. సదరు సమీక్షలో ఆర్.డి.వో ఎల్.రఘుబాబు మాట్లాడుతూ కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో 217 పోలింగు స్టేషన్‌లు కలవని, ఓటర్ల సర్వే మరియు నమోదు కార్యక్రమము వచ్చే నెల 30 వ తేదీతో ముగియనున్న నేపద్యములో కొత్తగా ఓటర్ల నమోదుకు ఫారం 6 ద్వారా 01.01.2019 నాటికి 18 సంవత్సరముల వయస్సు నిండినవారిని కొత్త ఓటర్లగా చేర్పించాలని, ఓటర్ల లిస్టు నందు మార్పులు చేర్పులు సవరణలకు సంబంధించి ముఖ్యముగా మృతుల ఓటర్ల తొలగింపులో ధృవీకరణ పత్రము ద్వారా తొలగించాలని ఓటర్ల నమోదు కార్యక్రమములో భాగముగా కాకినాడ పట్టణము నందు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ప్రత్యేక ఓటర్ల నమోదు శిబిరాలు నిర్వహించ బడునని తెలిపియున్నారు. ఈ యొక్క అవకాశ మును యువత ఓటర్లుగా నమోదు అగుటకు సద్వినియోగము చేసికోవాలని తెలిపియున్నారు. ముఖ్యముగా కాకినాడ సిటీ అసెంబ్లి నియోజక వర్గ పరిధిలోగల పుర ప్రముఖులు ఈ యొక్క ఓటర్ల నమోదు సర్వే కార్యక్రమము ద్వారా తమ యొక్క ఓటును పరిశీలన చేసికోవాలని తెలిపి యున్నారు. ఈ యొక్క సమీక్షా సమావేశములో కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ అదనపు కమీషనర్ కె.సత్యవాణి, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జి.వరహాలయ్య, డిప్యూటి తహశీల్దారు పొన్నమండ శ్రీనివాసు, ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ జె.వి.ఆర్.రమేష్, కె.ఎస్.వి.సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు

# రక్తం ఇవ్వండి ప్రాణం కాపాడండి



విశాఖపట్నం: విశాఖపట్నంలోని రామాటాకీసు వద్ద శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల మరియు ఎ.ఎస్.రాజా స్వచ్ఛంద రక్తదాన కేంద్రం సంయుక్తంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని కళాశాలలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీసాయి పూజా ఫౌండేషన్ చైర్మన్ వానపల్లి రవికుమార్ రక్తదానం ప్రాముఖ్యతను దాని అవసరాన్ని తెలియజేస్తూ ప్రతీ విద్యార్థి సంవత్సరంలో కనీసం రెండుసార్లు రక్తదానాన్ని చేయ్యవచ్చు అని చెబుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ విద్యార్థిని, విద్యార్థికి కళాశాల సిబ్బంది మరియు యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మరియు సెక్రటరీ టి. రవిశంకర్ వర్మ, డైరెక్టర్ మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, ఎకాడమిక్ కో ఆర్డినేటర్ కె. వెంకటేష్, ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. డా.. శ్రీనివాసరావు, ఎ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి డాక్టర్ రాధారాణి మరియు మేనేజర్ రామ్‌రవి శంకర్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 540 ఎకరాలకు సాగునీరు అందించాలి

అనకాపల్లి : కశింకోట మండలంలోని బయ్యవరం గ్రామంలో పెద్ద చెరువు ఆధీనంలో సాగు జరుగుతున్న 540 ఎకరాల భూమికి సాగునీరు అందించాలని తెలుగుదేశంపార్టీ నాయకురాలు డాక్టర్ కాంద్రేగుల సత్యవతి అన్నారు. ఆమె బుధవారం పెద్ద చెరువును సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తూ రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు ఇరిగేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. సంబంధిత ప్రాంతాలను సందర్శించారు. సాగు నీరు అందేలా పూడిక తీయాలని ,పడమటమ్మ లోవ నుంచి వస్తున్న నీరు వృథా కాకుండా 3 చోట్ల చెక్ ఢామ్‌లకు గేట్లు ఏర్పరిచి నీరు నిల్వ ఉండేలా చేస్తే మేలు జరుగుతుందని, కాలువకు నీరు ఇరువైపు గట్లు బలహీనంగా ఉన్నాయని దృఢంగా ఏర్పరచాలని రైతులు అధికారులకు తెలియపర్చారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఉపాధి హామీ కింద పనులు పూర్తి చేసేలా త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో, రైతులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, ఇరి గేషన్ అధికారులు, టిడిపి నాయకు రాలు డాక్టర్ కాంద్రేగుల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన విరమించిన పాలిటెక్నిక్ ఉద్యోగులు

యానాం: నెలవారి వేతనాన్ని నిర్ణయిత గడవులోపు ఇవ్వకుండా చేస్తున్న జాప్యాన్నికి నిరసనగా పిక్‌మెట్ టీచింగ్ స్టేఫ్ అసోసియేషన్ పిలుపుమేరకు యానాం పాలిటెక్నిక్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన విరమించారు. ప్రతినెల మొదటివారంలోపే ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉద్యోగులు, అధ్యాపకులకు వేతనాలు బక్వాడ కాగా ఈ నెల ఆలస్యం కావడంత పిట్స్ కార్యదర్శి మినాక్షి సుందరం పిలుపుమేరకు సోమవారం నుండి నిధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. పుదుచ్చేరిలోని పిక్‌మెట్ సొసైటీ ఉద్యోగులందరికి వేతనాలు పంపిణి చెక్కును 12 గంటల సమయంలో పంపించడంతో ఆందోళన విరమించుకొని విధులకు హాజరయ్యారు. తమ ఆవేదనను అర్థంచేసుకొని వేతనం విడుదలచేసిన సొసైటికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ కిసాన్ మోర్చ సమావేశంకు తరలివెళ్లిన కార్యకర్తలు

అన్నవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండలం నుండి బుధవారం బీజేపీ ఆద్వర్యంలో జరిగే రైతు సమస్యలు,వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించే కాసాన్ మోర్చ రాష్ట్ర సమావేశంనకు బీజేపీ కార్యకర్తలు భారీ స్దాయిలో తరలి వెళ్ళరు. ఈ ర్యాలీ కి దాదాపు 30 ద్విచక్ర వాహనలమీద శంఖవరం మండలంలో గల మండపం, నెల్లిపుడి గ్రామాల నుండి 60మంది కార్యకర్తలు వెళ్ళినట్లు బిజెపి శంఖవరం మండలం జనరల్ సేక్రేటరీ పడాల.నాగు తెలిపారు. ఈ బైక్ ర్యాలీలొ పడాల.నాగు, గంటా బాలుదొర, కర్రి వీరబాబు, శ్రీరాం, శివన్నరయణ, ఆవాల ప్రసాద్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగిరెడ్డి జన్మదిన వేడుకలు



రావులపాలెం: అనునిత్యం పార్టీకోసం పాటుపడుతూ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం స్థానిక వైఎస్సార్సీపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తల సమక్ష ములో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో జెడ్పి ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, కామగళ్ళ మల్లేశం, చింతల సత్యనారాయణ తదితరులు పాల్గొని శుభా కాంక్షలు తెలిపారు.

## సుందరబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



రావులపాలెం: మండల పరిధి ఊబలంకకు చెందిన ఇసుకపట్ల సుందరబాబు (నాని) గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి హుటాహుటీన మృతుని స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే బాదిత కుటుంబానికి రూ 14 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జిల్లా ప్రతి పక్ష నేత సాకా ప్రసన్నకుమార్, మాజీ ఎమ్‌పిటిసి మల్లిడి రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# సత్యదేవుని హుండీ ఆదాయము రూ.50.34 లక్షలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు బుధవారం నిర్వహించారు. గడచిన 16 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.50,33,940/-( యాభై లక్షల, ముపై మూడు వేల,తొమ్మిది వందల నలభై రూపాయలు) రాగా బంగారం 180 గ్రాములు, వెండి 245 గ్రాములు,యుఎస్ఏ కరెన్సీ 67 డాలర్లు,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 115 దిర్హమ్స్,సింగపూర్ 12 డాలర్లు, మలేషియా 15 ఆర్ఎమ్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమెన్ 100 బేసియా,సౌదీ అరేబియన్ మోనిటరీ ఏజన్సీస్ 8 రియాల్స్,నేపాల్ నాస్తవ బ్యాంకు 50 రూపాయలు, బ్యాంక్ అఫ్ ఇండోనేషియా 2,000 రూపాయి,స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్తాన్ 1,000 రూపాయలు మరియు ఇతర విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి.

ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, ఏసి ఈరంకి. జగన్నాధరావు, పాలకమండలి సభ్యులు కొత్త. కొండ బాబు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన బోరు బావి ప్రారంభం



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ 15 వార్డు, శ్రీనగర్‌లో శ్రీలోకమాతా రజక సేవా సంఘం, శ్రీనగర్ కో-ఆపరేటివ్ కాలనిలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన. దోబీ ఖానా వద్ద ప్రముఖ సీనియర్ న్యాయవాది లంకా జగన్నాధం చేతుల మీదుగా బుధవారం బోరు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు, జన్మభూమి కమిటి సభ్యులు మరియు జిల్లా రజక సేవా సంఘం అధ్యక్షులు మరియు టిడిపి వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, సభ్యులు లక్ష్మీప్రసాద్, మజ్జి కోటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పొన్నాడ మోహనరావు, వజ్జిపర్తి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. జిల్లా రజకసేవా సంఘం అధ్యక్షులు కశింకోట జయరాం మరియు సంఘం సభ్యులు హాజరయ్యారు.

# కాపునాడు ఆధ్వర్యంలో ఘనంగా గుంటూరు జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : విశాఖ కాపునాడు ఆధ్యక్షులు , జనసేన నాయకులు గుంటూరు వెంకటన నరసింహారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీతమ్మధారలోని నరసింహారావు నివాసానికి పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నేతలు, కాపునాడు ప్రతినిధులు వచ్చి పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాపునాడు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గుంటూరు వెంకట నరసింహారావు, బారతి దంపతులను గజమాలతో సత్కరించి మోమెంటోను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాపునాడు కార్యదర్శి వంగా వెంకట ప్రభాకర్, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కాపునాడు ప్రతినిధులు బల్ల శ్రీను, ఎర్రా నాగరాజు, తోట దుర్గారావు, బత్తుల చిరంజీవి, సుబ్రమణ్యం, పాత్రుడు, తుమ్మల త్రినాధ్, శివ తదితర్లు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా వృధ్ధులకు వస్త్రాలను పంపిణీ చేశారు.

# రెండవరోజుకు చేరిన నిరుద్యోగుల రిలేనిరాహార దీక్షలు



యానాం: కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో జనరల్ అభ్యర్థులు వయోపరిమితిని 22 నుంచి 24 వరకు పెంచాలని కోరుతూ నిరుద్యోగులు చేపట్టిన రిలేనిరాహార దీక్ష రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యానాం అన్‌ఎంప్లాయిమెంట్ యునిటెడ్ ఫారం సభ్యులు పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట రిలేనిరాహార చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోలేని విధంగా వయోపరిమితిని కుదిస్తు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం వలన చదువుకుని ఉన్న జనరల్ కేటగిరి అభ్యర్థులకు ఈ వయోపరిమితి అడ్డుగా నిలిచిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై పుదుచ్చేరి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయగా ప్రభుత్వం స్పందించి 22 నుంచి 24 సంవత్సరాలకు వయోపరిమితి పెంచుతూ ముఖ్యమంత్రి వి. నారాయణసామి ఆదేశాలు ఇచ్చినప్పటికీ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి మొండివైఖరివలన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలపై అడ్డుకట్టవేస్తున్నారన్నారు. ఈ విషయంలో సానుకూల వైఖరి అవలంభించి వయో పరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. వయో పరిమీతి పెంచేవరకు ఈ ఆందోళన కొనసాగుతుందని ఫారం సభ్యులు అడపా సంపత్‌కుమార్, మణికంఠ, సత్య నారాయణ , వీరబాబు, ప్రసాద్, విజయలు తెలిపారు.


**హెూంశాఖకు నివేదిస్తా : సిఎం**

పోలీసు ఉద్యోగాల కొసం దరఖాస్తుచేసుకుంటున్న అభ్యర్థుల వయోపరిమితిని 22 నుండి 24కు పెంచాలంటూ పుదుచ్చేరి వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో ఈ అంశాన్ని కేంద్ర హెూంశాఖతో చర్చిస్తామని ముఖ్యమంత్రి వి. నారాయణసామి ప్రకటించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవరన్నర్ కిరణ్‌బేడి వయోపరిమితి పెంపునిర్ణయాన్ని వ్యతిరేకించినందున అన్ని రాజకీయ పార్టీలు యువత మనోభావలను కేంద్ర దృష్టికి తీసుకువెళ్ళనున్నామన్నారు. 390 పోలీసు పోస్టుల కోసం ఇంత వరకు 7000 దరఖాస్తులు వచ్చాయని ఈ నెల 22తో దరఖాస్తు కాలపరిమితి ముగియనునందున అధికారులతో చర్చించి కాలపరిమితిపై నిర్ణయం తెలియజేస్తామని సిఎం తెలిపారు.

## శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో అభిషేకాలు

అనకాపల్లి: పట్టణంలో ఎన్‌టి ఆర్ మార్కెట్‌యార్డులో ఉన్న లక్ష్మిగణపతి ఆలయంలో నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అభిషేకాలు నిర్వ హించారు. గణపతి మాలా ధారణ భక్తులు దాడి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్స్ విద్యార్థుల ప్రభంజనం



విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వం హెూమీబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్, ముంబాయి. నేషనల్ బోర్డ్ ఫర్ హయ్యర్ మాథమెటిక్స్ సారథ్యంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ సహాయంతో మాథమెటిక్స్ టీచర్స్ అసోసియేషన్ వారు దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక ప్రీ రీజనల్ మాథమెటికల్ ఒలింపియాడ్‌లో ఆలిండియా నెం.1గా శ్రీచైతన్య స్కూల్స్ విజయకేతనం ఎగురవేసింది. ఆంధ్రప్రదేశ్ నుండి 309 మంది విద్యార్థులలో 208 మంది విద్యార్థులు శ్రీచైతన్య విద్యార్థులే వీరిలో విశాఖపట్నం శ్రీచైతన్య విద్యార్థులు 108 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రామ్‌నగర్‌లో శ్రీచైతన్య స్కూల్‌లో జరిగిన అభినందన సభలో శ్రీచైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్ ఎం.వి. సురేష్, రీజనల్ ఇన్‌చార్జ్ అహ్మద్ ఆలీ, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలపండి... పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

## దక్షిణ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్. పి.వి.రమణమూర్తి



విశాఖసిటీ : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో భాగంగా విశాఖనగరంలో కొన్ని పరిణామాలు సంతరించుకున్నాయి. అధినేత పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ భవిష్యత్తు కార్యాచరణ రూపుదిద్దుకుంటున్నారు. ఇందులో భాగంగా పార్టీలో మరింత బలం చేకూరేందుకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కొన్ని సమీకరణల నేపథ్యంలో ఇప్పటివరకు దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్తగా సేవలందించిన కోలా గురువులకు రాష్ట్ర కమిటీలో చోటు యిస్తూ ఆయన స్థానంలో నగరంలో ప్రముఖ వైద్యులైన డాక్టర్ పైడి వెంకటరమణమూర్తికి సమన్వయకర్తగా నియమించడంపై పార్టీలో చిన్న చిన్న మనస్పర్థలు రావడం సహజమే. ఈ తరుణంలో నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ సమన్వయకర్త కోలా గురువులను నూతన సమన్వయకర్త డా.పి.వి.రమణమూర్తిని సమావేశపరిచి నియోజకవర్గంలో వున్న అన్ని వార్డు అధ్యక్షుల సమక్షంలో నియోజకవర్గ బాధ్యతలు రమణమూర్తికి అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ పార్టీ అధినేత నిర్ణయమే శిరోధార్యంగా భావించి మనమంతా పార్టీ అభివృద్ధి కొరకు ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. పార్టీని నమ్ముకుని 5సం॥రాల నుండి పార్టీ అభివృద్ధి కొరకు ఎంతగానో శ్రమించిన కోలా గురువుల సేవలను అధినేత గుర్తిస్తారని ఆయన అన్నారు.

మనమంతా ఇకముందు చిన్న చిన్న మనస్పర్థలను విడిచి డా.పి.వి.రమణమూర్తిని పూర్తి సహాయ సహకారాలు అందజేసి దక్షిణ నియోజకవర్గంలో డా.రమణమూర్తి గెలుపునకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### పదవులు వద్దు... పార్టీయే ముద్దు - కోలాగురువులు

గత కొన్ని సంవత్సరాల నుండి దక్షిణ నియోజకవర్గంలో సమన్వయకర్తగా వైకాపా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అయితే ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి కమిటీలో స్థానం కల్పించేరని నియోజక వర్గంలో తన స్థానంలో డా.పి.వి.రమణమూర్తిని నియమించడాన్ని తాను స్వాగతిస్తున్నానని కోలా గురువులు తెలియజేశారు. పార్టీలో అధినేత ఆదేశాల మేరకు ఏపదవిని ఇచ్చినా తన పని తాను చేసుకుపోతానని పార్టీలో పదవులు ముఖ్యం కాదు, పార్టీయే ముఖ్యమని కోలా గురువులు తెలియజేశారు. మున్ముందు కూడా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ డా.పి.వి.రమణమూర్తికి తన సహాయ సహకారాలు అందించి ఆయన గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.

### అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తాను - డా.పి.వి.రమణమూర్తి

పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తన పై నమ్మకంతో పార్టీలో స్థానం కల్పిస్తూ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్తగా తనకు నియమించడం పట్ల జీవితాంతం జగన్మోహన్‌రెడ్డికి రుణపడి వుంటానని డా.పి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. తాను ఇంతకాలం ఎంతోమంది బడుగు, బలహీన వర్గాల వారికి తమ ఆసుపత్రి ద్వారా ఎన్నో ఉచిత వైద్యసేవలందించామని, దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో కూడా తాను ప్రభుత్వ అధికారిగా వైద్యరంగంలో సేవలందించానని ఆయన గుర్తు చేశారు. ఆ మహానేత మరణానంతరం ఏర్పడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విధివిధానాల పట్ల తాను ఆకర్షితుడై జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో తాను పార్టీకి మరిన్ని సేవలందించేందుకే వైకాపాలో చేరానని ఆయన అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తగా తనకు అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, అన్ని వర్గాల వారిని సమన్వయపరిచి నియోజకవర్గంలో జగన్ నవరత్నాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి పార్టీ అభివృద్ధికి ముందు ముందు కృషి చేస్తానని అన్నారు.

# అదే ఆదరణ... అదే అభిమానం



**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించారు.

**పార్టీలో చేరికలు** : పాదయాత్ర ప్రారంభంలో వైయస్.జగన్‌ను కలిసిన రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వం స్వీకరించారు. వారందరికి స్వయంగా కండువా కప్పిన జననేత పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్, టీడీపీ నాయకులు కూడా వైయస్.జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వం స్వీకరించారు.

**ఉద్యోగాలు రావడం లేదు** : ఆ తర్వాత సెంచూరియన్ యూనివర్శిటీ మీదుగా గిడిజాల చేరుకున్న వైయస్.జగన్‌ను పలువురు విద్యార్థులు, అధ్యాపకులు కలిసి యాత్రకు సంఘీభావం ప్రకటించారు. జననేత సీఎం అయితేనే తమకు మేలు జరుగుతుందని, తప్పనిసరిగా ఉద్యోగాలు వస్తాయని వారు స్పష్టం చేశారు. **టీడీపీ నేతల మోసం** : ఇక అల్లిపురం భూసమస్యపై హామీలు గుప్పించిన టీడీపీ నాయకులు ఆ తర్వాత తమను మోసం చేశారని పాదయాత్రలో జననేతను కలుసుకున్న కొండా రాజీవ్ వాపోయారు. టీడీపీ నేతల మాటలు నమ్మి తామంతా మోసపోయామని ఆయన ఆవేదన చెందారు.

**అడుగులు వేసిన కాపు యువత** : అధికారంలోకి వస్తే కాపు కార్పొరేషన్‌కు ఏటా రూ.2వేల కోట్ల చొప్పున 5 ఏళ్లలో మొత్తం రూ.10వేలకోట్లు ఇస్తామన్న వైయస్.జగన్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన కాపు యువత పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. ఆ మేరకు ప్లకార్డులు పట్టుకున్న రాజమండ్రి రూరల్‌కు చెందిన కాపు యువత పాదయాత్రలో పాల్గొన్నారు. వైయస్.జగన్‌తో కలిసి వారు అడుగులో అడుగు వేశారు.























*37 వ వార్డు అరుంధతి నగర్ లో విగ్నా సాయి నూకాంబిక ఫ్రెండ్స్. నర్సింగ్ గోవింద్ మరియు కొరిబిల్లి విజయ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైకాపా నాయకులు చొక్కాకుల గోవింద్ మరియు స్వాతీ ప్రమోటర్స్ అధినేత కృష్ణారెడ్డి పాల్గొన్నారు.*

# ఉత్తర నియోజికవర్గలో అన్నసమారదన

## ముఖ్య అతిథిగా హాజరైన కె.కె.రాజు





విశాఖపట్నం : 32 వ వార్డు లో పవనిజం యూత్ గైస్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్ లో పుట్టబంగారమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్సార్ కాంగ్రెస్ విశాఖ ఉత్తర నియోజికవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు హాజరయ్యారు. ఈ కాయక్రమంలో 32 వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కె.వి.బాబా , పిల్లా గోపి మరియు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

33 వార్డులో సాక్షి మహా గణపతి గుడిలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సింహాద్రి అప్పన్న రూపంలో దర్శనమిచ్చారు ప్రధాన అర్చకులు శర్మ గారి ఆధ్వర్యంలో మహా గణపతి యోగం జరిగింగి.

ఈ కార్యక్రమానికి వైస్సార్ కాంగ్రెస్ విశాఖ ఉత్తర నియోజికవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు హాజరయ్యి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆళ్ళ శివగణేష్ మరియు కమిటీ సభ్యులు హాజరయ్యారు

34 వార్డు లో యువజన ఫౌండేషన్ పిల్లా హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్ లో గణపతి కి 93.5 ఎఫ్.ఎం. వారు ఇచ్చిన 25 కేజీల లడ్డును వైస్సార్ కాంగ్రెస్ విశాఖ ఉత్తర నియోజికవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు మరియు ట్రాఫిక్ ఎ.సి.పి. ప్రభాకర్ చేతుల మీదుగా పిల్ల హరి ప్రసాద్ కు అంద జేశారు.

37 వార్డు లో బొడ్డేటి నాగు అద్వర్యం ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం జరిగింది.మరియు ఈ వార్డులోనే విఘ్న సాయి నూకాంబిక ఫ్రెండ్స్ , కొర్రిబిల్లి నర్సింగ్ మరియు గోవింద్ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది. ఈ రెండు కార్యక్రమాలకు కె.కె.రాజు హాజరయ్యారు,



39 వార్డు లో సనపల చంద్రమౌళి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన అన్నదానం కార్యక్రమంలో కె.కె.రాజు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి అని మరియు సి.పి.స్ రద్దుకు అసెంబ్లీ లో తీర్మానం చేయాలి అని రాష్టం లో ఉన్న అని ప్రభుత్వ విద్యాసంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధాయులు ను రెగ్యులర్ చేయాలి అని, అలాగే జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగాలు భర్తీ ఏకీకృత సర్వీస్ రూల్స్ కు సంబంధం లేకుండా పదోన్నతిలు ఇవ్వాలి అని ఇవాళ అమరావతి అసెంబ్లీ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం.ల్.సి అభ్యర్థి ఆడారి కిషోర్ కుమార్ వినతి పత్రం అందచేయటం జరిగింది దీనికీ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# ఘోషా ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలు పరిస్థితి దయనీయం

## అసెంబ్లీలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆవేదన

అమరావతి : ఘోషా ఆసుత్రిలో గర్భిణులు, బాలింతల పరిస్థితి దయనీయంగా ఉందని అసెంబ్లీలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు నిండిన ఇద్దరేసి గర్భిణీలు ఒకే మంచం మీద పడుకోవాల్సిన దయనీయ సరిస్థితులు ఇన్నాయని సభ దృష్టికి తీసుకెళ్లారు. డీపీఆర్ సిద్ధం చేసి ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. కెజిహెచ్‌లో పరిస్థితి దారుణంగా ఉందన్నారు.



అంతర్గత రోడ్లు, రక్షణగోడలు పూర్తిగా శిథిలమై ప్రమాదకర స్థితిలో ఉన్నాయన్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, కెజిహెచ్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.



కేరళ వరద బాధితుల సహాయార్థం రూ.3.25 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేసిన గుడివాడ నివాసి సజ్జా బర్నబాస్ ఉండవల్లి ప్రజావేదికలో సీఎం చంద్రబాబును కలసి ఈ మేరకు విరాళం అందించిన గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ నిర్వాహకుడు సజ్జా బర్నబాస్ మానవత్వంతో ఆపదలో ఉన్న కేరళవాసులకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నందుకు బర్నబాస్ ను అభినందించిన సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి సల్పుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అన్ని విధాలా అండగా నిలబడతామని ఈ సందర్భంగా పేర్కొన్న బర్నబాస్.

# బకింగ్‌హామ్ కెనాల్‌ను త్వరితగతిన పూర్తిచేయాలి

- 28వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో కోరిన సిఎం నారాయణసామి
- హాజరైన 6 రాష్ట్రాల సిఎంలు, మంత్రులు



యానాం: తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నుండి పుదుచ్చేరి జలమార్గం ద్వారా చేపట్టనున్న బకింగ్‌హమ్ కెనాల్ రవాణా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి, నారాయణసామి, ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావులు కోరారు. బెంగుళూరులో 28వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం కేంద్ర హెూంమంత్రి రాజ్‌నాధ్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కర్ణాటక ముఖ్యమంత్రి హెచఎడి. కుమారస్వామి, పుదుచ్చేరి ముఖ్య మంత్రి వి, నారాయణసామి హాజరుకాగా తమిళనాడు నుంచి ఉపముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం, కేరళ ఆర్థికశాఖ మంత్రి థామస్ ఇసాక్, ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆరోగ్య, మత్స్య శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, అండమాన్ గవర్నర్ డీకే జోషిలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పలు రాష్ట్రాలకు సంబంధించిన సరిహద్దు సమస్యలను ఆయా మంత్రులు ఈ సమావేశంలో చర్చించారు. పుదుచ్చేరి సిఎం నారాయణసామి, మంత్రి మల్లాడి క్రిష్ణారావు పలు సమస్యలు లేవనెత్తారు. కాకినాడ- పుదుచ్చేరి జలరవాణా మార్గాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని, దానికి సంబంధించిన అనుమతులన్నీ కేంద్రం పూర్తిచేయాలన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అంతర్భాభాగంగా ఉన్న యానాం ప్రాంతానికి పలు సరిహద్దు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని, పర్యాటక, పౌర విమానయాన శాఖకు సంబంధించి పుదుచ్చేరి విమానాశ్రయానికి కావల్సిన తమిళనాడులోని 300 ఎకరాల భూమిని బదలియింపుతోపాటు వాటికి చెల్లించాల్సిన మొత్తాన్ని కేంద్ర హెూంశాఖ భరించాలని కోరారు.

ఈ అంశాలను ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు సమావేశమై ఒక నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. పుదుచ్చేరికి సంబంధించి ఇసుక రవాణా తదితర అంశాలపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని, 12 నాటికల్ మైళ్ల డీప్‌సీ లోకి వెళ్లి వేటను కొనసాగించేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా వేట సమయాలలో రాష్ట్రాల సరిహద్దులలో సమస్యలు ఎక్కువవుతున్నాయని , సదరన్ రాష్ట్రాఉ సమావేశమై వీటిపై చర్చించాలన్నారు. గోదావరి, సముద్రాలలో పర్యాటక పరంగా క్రూసిస్‌కు అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా పుదుచ్చేరికి ఇతర రాష్ట్రాలతో ఉన్న ఇబ్బందులను సిఎం నారాయణసామి ప్రస్తావించారు. జీఎస్టీ వల్ల కలిగే నష్టాన్ని వివరించారు. ఫైనాన్స్ కమిషన్‌లో 7వ వేతన సంఘం నిధులను కేంద్రం ఇవ్వకపోవడంతో ప్రభుత్వానికి ఆర్థికంగా మరింత భారం అయ్యిందని, తక్షణం నిధులు విడుదలచేయాలని కోరారు. ఆరోగ్యశాఖలో కేంద్రం సూచించిన ప్రతిపాదనలను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని వివరించారు. గత సమావేశంలో తీసుకున్న 25 అంశాలలో 22 పరిష్కారమయ్యాయని, ఈ విధమైన సమావేశాలు నిర్వహించడం వల్ల పలు రాష్ట్రాలకు సంబంధించి సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి మల్లాడి అన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలువురు కార్యదర్శు లతోపాటు సదరన్ రీజియన్‌కు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




అనారోగ్యులు ఇపుడు ఒంటరి వారు కాదు, అనారోగ్యానికి ఇపుడు ఉచిత వైద్యం అందుతుంది

ప్రపంచ అతి పెద్ద ఆరోగ్య సంరక్షణ పథకం పిఎమ్-జెఎవై ఇపుడు భారతదేశాన్ని చేయనుంది, "ఆయుష్మాన్"

భారతదేశ చరిత్రలో తొలిసారిగా కోట్లకొలది పేదలు మరియు అనారోగ్యకర భారతీయులు ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పిఎమ్-జెఎవై ద్వారా లబ్ధి పొందనున్నారు. ఇపుడు అర్హత గల ప్రతి కుటుంబం అన్ని ప్రమాదకరమైన రోగములకు డబ్బు అవసరం లేని మరియు పేపరు అవసరం లేని ఆరోగ్య రక్షణ కవరేజ్‌ను పొందనున్నారు.

10 కోట్లకు పైగా పేద మరియు అనారోగ్యకర కుటుంబాలకు లబ్ధి మరియు దేశవ్యాప్తంగా 50 కోట్లకు పైగా లబ్ధిదారులు కానున్నారు

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల వరకు వార్షిక ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు

ఆరోగ్య సంరక్షణ సేవలు అని ప్రభుత్వ మరియు నిర్దేశిత ప్రైవేటు ఆసుపత్రుల్లో లభ్యం

davp 17180/13/0005/1819

దేశవ్యాప్తంగా ప్రారంభం: 23 సెప్టెంబరు
సమయం & వేదిక : మధ్యాహ్నం 2:30 గం.లకు ప్రభాత్ తారా మైదాన్, రాంచీ, జార్ఖండ్

ప్రారంభ కార్యాక్రమం అన్ని డిడి ఛానెళ్ళలో ప్రత్యక్ష ప్రసారం

www.pmjay.gov.in /AyushmanNHA

ఆరోగ్యం మీది తోడు మాది

టోల్ - ఫ్రీ హెల్ప్‌లైను నెంబరు
14555/1800111565

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com